కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

● ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్, ఏప్రిల్ 19: త్వరలో జరుగనున్న ఎం పీ ఎన్నికల్లో బీజేపీని ఓడించి కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూ పల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. మండలంలోని గోప్లాపూర్, బహుదూర్‌గూడెం, బండపల్లి, జమ్మాపూ ర్ గ్రామాల్లో శుక్రవారం పర్యటించి కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బీజేపీ దేవుడి పేరుతో ఓట్లను దండుకోవడానికి ప్రయత్నిస్తోందని ఎద్దేవా చేశారు. పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు స ముచితస్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపుకోసం కార్యకర్తలు, నాయకులు శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవి, మాజీఎంపీపీ వెంకటేశ్‌నాయుడు, మాజీ విండో వైస్ చైర్మన్ భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోనే ఉంటా.. పార్టీని వీడేది లేదు

● ఎంపీటీసీ వనజ భర్త, బీఆర్ఎస్ నాయకుడు రాము



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ రాము

గోపాల్‌పేట, ఏప్రిల్ 19 : బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదని పార్టీలోనే ఉంటూ ప్రజలకు సేవచేస్తామని, తమపై కాంగ్రెస్ మండల మండల అధ్యక్షుడు గుండ్రాతి గణేశ్ గౌడ్ చేసిన తప్పుడు ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తాడిపర్తి ఎంపీటీసీ వనజ భర్త బీఆర్ఎస్ నాయకులు రాము అన్నారు. శుక్రవారం ఆయన తమ నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ గణేశ్‌గౌడ్ ఎమ్మెల్యే మేఘారెడ్డి వద్దకు వెళ్లి మేము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు అసత్య ప్రచారం చేశాడని, ఆపై ఒంటిపై పెట్రోల్ పోసుకొని హైడ్రామా చేసిన విషయం అందరికీ తెలుసని, ఇలాంటి అసత్య ప్రచారాలు, హైడ్రామాలు మానుకోవాలని హితవు పలికారు. సర్పంచ్‌గా ఉండి ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, నీవ రాజకీయాలు మానిహుందాగా వ్యవహరించాని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, నాయకులు రాజు, గౌతమ్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

తాగునీటిస మస్యపైకమి షనర్‌కువిన తిపత్రంఅ ందజేస్తున్న మహిళలు

వనపర్తి,ఏప్రిల్ 19 : పట్టణంలోని 9వ వార్డుల్లో కొంతకాలంగా తాగునీటి సమస్య ఉందని, ఎన్ని సార్లు విన్నవించినా అధికారులు స్పందించడం లేదని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌కు మహిళలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ లక్ష్మీనర్సింహ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. కాలనీకి వాటర్ ట్యాంకు రెండురోజులకు వస్తుందని, కానీ కాలనీలో ఎవరూ లేనిసమయంలో రావడంతో నీళ్లు పట్టుకోవడానికి ఇబ్బందిగా మారిందన్నారు. దీనిపై దృష్టి సారించి నల్లాల ద్వారానే రెండు రోజులకొకసారి తాగునీళ్లు వదిలేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదా వార్డులో అవసరమైన చోట పబ్లిక్ నల్లాలు పెట్టించాలని డిమాండ్ చేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కాలనీలో తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మహిళలు రేణుక, పార్వతి, కాశమ్మ, జ్యోతి, సుశీల, రమీజా బేగం పాల్గొన్నారు.

గురుకులాలకు 8మంది ఎంపిక

వనపర్తి, ఏప్రిల్ 19 : చిట్యాల తూర్పు తండా పీఎస్‌లో 12మంది విద్యార్థులకు 8మంది గురుకులాల్లో సీటు సాధించారని శుక్రవారం హెచ్ఎం శ్రీనివాసులు తెలిపారు. ప్రతిఏటా విద్యార్థులకు గురుకుల, నవోదయల కోసం తరగతి పాఠాలతో పాటు వారికి ఉచితంగా అదనపు క్లాసులను ని ర్వహిస్తున్నామని, ఈ ఏడాది 4తరగతిలోని 12 మందికి 8 మంది ఎంపికకావడం సంతోషకరమైందన్నారు. కార్యక్రమంలో రమేశ్, రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చులు జాగ్రత్తగా నమోదు చేయాలి

● ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరభ్

మాట్లాడుతున్నఎన్ని కలవ్యయప రిశీలకుడు సౌరభ్

గద్వాల, ఏప్రిల్ 19 : పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరభ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జోగుళాంబ గద్వాల జిల్లాలో పర్యటించారు. అనంతరం కలెక్టరేట్‌లో నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ అనుమానాస్పద ఖాతాలను చెక్ చేయాలని ఆదేశించారు. ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఎస్ఎస్‌సీ అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యత టలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చు చేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమచేసి చూపెట్టాలన్నారు. అనంతరం సీ-విజల్‌యాప్, టోల్‌ఫ్రీనెంబర్ 1950 కాల్‌సెంటర్, గ్రీవెన్స్ కమిటీ, మీడియా సెంటర్లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిఘా కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టీ బృందాలను కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంట్రోల్ గదిలో ఏర్పాటు చేసిన స్క్రీన్లను పర్యవేక్షించారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా రోజువారి దినపత్రికల్లో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌పై దృష్టిసారించాలని, సోషల్ మీడియాపై నిఘా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, అదనపు ఎస్పీ గుణశేఖర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీరాలుపలు కుతున్నకా ంగ్రెస్ నాయకులు

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

వనపర్తిలో ప్రచారం చేస్తున్న గట్టుయాదవ్

వనపర్తి, ఏప్రిల్ 19 : రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు ప్రజాపాలన విడిచి, మరోసారి దొంగ హామీలతో ప్రజల మధ్యలకు వస్తున్నారని తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తరపున పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మారింది, పాలకులు మారారు, ప్రజాపాలనపై దృష్టి పెట్టకుండా ఎమ్మెల్యే ఏదో జరిగి పోయింది, నేను అది చేస్తా, ఇది చేస్తానని మాట్లాడటం సరికాదన్నారు.పట్టణంలో ఆగిపోయిన అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరంజ్యోతి, కౌన్సిలర్ కంచెరవి, బండారు కృష్ణ, నాగన్నయాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్,యువజన నాయకులు సూర్యవంశీ గిరి, బాలరాజు, బాబు మియా, రహీం, రమేశ్, పాషా, ఆరీఫ్, సలీం, రామస్వామి, గౌస్, జమీల్, నసీం తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో వసతులు కల్పించాలి

జిల్లా దవాఖానలోవైద్యు లతో మాట్లాడుతున్నకలె క్టర్

● జోగుళాంబ కలెక్టర్ సంతోష్

గద్వాల, ఏప్రిల్ 19 : జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అవసరమైన మౌలిక వసతులు ఈనెల చివరి వరకు కల్పించాలని కలెక్టర్ సంతోష్ సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా దవాఖానను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. దవాఖానలో ప్రతివార్డును పరిశీలించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. దవాఖానలోకి పిడియాట్రిక్, పు రుషుల, స్త్రీల మెడికల్ వార్డులు, ఓపీ, ఎమర్జెన్సీ వార్డు, ల్యాబ్, ఫార్మా వంటి ప్రతి విభాగానికి వెళ్లి అ క్కడి పరిస్థితులు, రోగులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. దవాఖాన రెండో అంతస్తులో కొత్తగా చేపట్టిన నిర్మాణపు పనులను గడువులోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వైద్యసిబ్బందితో మాట్లాడుతూ జిల్లా దవాఖానలో ఉన్న సౌకర్యాలు, కళాశాల ఏర్పాటుకు అవసరమైన ప్రయోగశాలలు, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బందితోపాటు పేషెంట్లకు చికిత్స, ఆపరేషన్లకు అవసరమయ్యే పరికరాలు, మౌలిక సదుపాయాలు జాతీయ వైద్య మండలి ప్రకారం చెక్ లిస్ట్ తయారు చేయాలన్నారు. ప్రతిడాక్టర్ ఎన్ఎంసీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, హాజరు రిజిస్టర్ డిపార్ట్‌మెంట్ వారీగా ఉండాలని, బయోమెట్రిక్ ప్రతిఒక్కరూ చేయాలన్నారు. ఈ సందర్భంగా పరికరాలు సరిగ్గా పని చేస్తున్నాయా లేదా చెక్ చేసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, మరుగుదొడ్లు మరమ్మతులు ఏవైనాఉంటే సరిచేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పార్వతి, వైద్యాధికారులు కిశోర్, వృశాలినితోపాటు జైపాల్‌రెడ్డి, రహీం పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

● కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

ముగ్గులను పరిశీలిస్తున్న కలెక్టర్

వనపర్తి, ఏప్రిల్ 19 : అర్హులంద రూ మే 13న జరిగే పార్లమెంట్ ఎ న్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం స్వీప్ యాక్టివిటీలో భాగంగా కలెక్టర్ ఆదేశాలతో కలెక్టరేట్ ఆవరణలో రంగుల వల్లుల కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు మండలాలకు చెందిన మహిళా సంఘాల మహిళలు ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత ఆవశ్యకతను తెలిపే విధంగా రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం ముగ్గులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామంలో ప్రజలు కోరుకున్న నాయకుడిని ఎంచుకోవడానికి ఓటు ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. ఓటు ప్రాముఖ్యతను చాటి చెప్పి ప్రజల్లో అవగాహన కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.నగేశ్, నోడల్ అధికారి రామమహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీబాయి, అదనపు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగేంద్ర, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బడుల్లో వసతులు కల్పించాలి :

అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఇంజినీరింగ్, విద్యాశాఖ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంపై శుక్రవా రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పాఠశాల అభివృద్ధికి అవసరమైన మరమ్మతులు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీటి సౌ కర్యం, బోర్డులు తదితర ఏర్పాట్లు చేసుకునేందుకు ఇది సువర్ణావకాశమన్నారు. పాఠశాల కమిటీల ద్వా రా పనులను గుర్తించి తీర్మానాలు చేసుకొన్న వాటికి పరిపాలన అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఇం కా పెండింగ్‌లో ఉన్న వాటిపై మండల విద్యాధికారులు, ప్రత్యేకాధికారులు స్కూల్ కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకొని పనులు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యంచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనులు నాణ్యతతోపాటు వేగంగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగా అన్ని పాఠశాలలు ఆదర్శవంతంగా తయారు కావాలని, విద్యార్థులకు ఏకరూప దుస్తువులు సిద్ధం కావాలన్నారు. సమావేశంలో ఇంజినీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రత్యేకాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీవర్ధన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

బాధిత కుటుంబానికి పరామర్శ

కొత్తకోట, ఏప్రిల్ 19 : మండలంలోని కానాయపల్లి గ్రామానికి చెందిన రాసమోని చంద్రశేఖర్ కుమారుడు శ్రీవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం శ్రీవర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమోనిక, నాయకులు విశ్వేశ్వర్, నరోత్తంరెడ్డి, అయ్యన్న, శ్రీనూజీ, శ్రీనివాసులు, వికాస్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని నాణ్యతగా తీసుకురావాలి

గద్వాల, ఏప్రిల్ 19 : రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర రావాలంటే రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతగా తీసుకరావాలని జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రైతులు పంట కోసిన వెంటనే ధాన్యం మార్కెట్ యార్డుకు తీసుకొని రాకుండా మట్టిపెడ్డలు, తాలు, ఇతర గింజలు ఏమీ లేకుండా శుభ్రం చేసి ఆరబెట్టుకొని తీసుకొస్తే గిట్టుబాటు ధర లభిస్తుందని చెప్పారు.

నిబంధనలు పాటించకుంటే కఠినచర్యలు

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 19 : రసాయనిక డీలర్లు నిబంధనలు పాటించకుంటే కఠినచర్యలు తీసుకుంటామని ఏడీఏ సక్రియానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని బీకేఎస్ ట్రేడర్స్, కోర మండల్, బాబాట్రేడర్స్, వేంకటేశ్వర ఫర్టిలైజర్స్, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక డీలర్లు లైసెన్సులు, ఓ ఫార్మ్‌లు కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని అదే విధంగా ఎరువుల నిల్వలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు.కార్యక్రమంలో దుకాణదారులు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీలు కొలతల ప్రకారం పనిచేయాలి

పెబ్బేరు, ఏప్రిల్ 19 : ఉపాధి హామీ పనులు కూలీలు రోజుకు రూ.300 వచ్చే విధంగా కొలతల ప్రకారం పని చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగేంద్ర సూచించారు. శుక్రవారం శ్రీరంగాపురం మండలం శేరుపల్లి, జానంపేటలో పూడికతీత పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో గట్టయ్య, సురేందర్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

వైభవంగా చింతలముని స్వామి రథోత్సవం

మల్దకల్, ఏప్రిల్ 19 : మండలంలోని ఎల్కూర్ గ్రామంలో వెలిసిన చింతలముని రంగస్వామి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి క్షీరాభిషేకాలు పూజలు చేశారు. అనంతరం ఆలయం నుంచి దశమికట్ట వరకు రథోత్సవాన్ని నిర్వహించారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలో విద్యార్థిని ప్రతిభ

పాన్‌గల్, ఏప్రిల్ 19 : మండలంలోని కేతేపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న నందిని రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబర్చిన సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఏఎన్ పవార్, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ ప్రోత్సాహకంగా రూ.4వేలు నగదు, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల లీడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఫైనాన్షియల్ లిటరసీ అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంవో మహానంది, ఎస్‌బీఐ మేనేజర్ పవన్‌కుమార్, హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గద్వాల రూరల్, ఏప్రిల్ 19 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని అనంతపురం గ్రామ సమీపంలోని చోటు చేసుకున్నది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం అయిజ మండలం ఎక్లాస్‌పురం గ్రామానికి చెందిన ఇశ్రాయిల్(45) తన కుటుంబ సభ్యులతో కలిసి పనినిమిత్తం ఎర్రవల్లి చౌరస్తాకు బైక్‌పై వెళ్తుండగా అనంతపురం స్టేజీ సమీపంలో గద్వాల-కర్నూల్ జాతీయ రహదారిపై పాల వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇశ్రాయిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో మృతుని భార్య పద్మమ్మతోపాటు కూతురుకి గాయాలు కాగా చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మద్యం పట్టివేత.. కేసు నమోదు

ఉండవెల్లి ఏప్రిల్ 19 : మండలంలో 82 మద్యం సీసాలను పట్టుకున్న ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు మేరకు మండలంలోని మెన్నిపాడుకు చెందిన ప్రతాప్‌గౌడ్ 82మద్యం సీసాలను అక్రమంగా నిల్వ చేసి విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి మద్యంను స్వాధీనం చేసుకున్నారు. అలాగే క్యాతూరుకు చెందిన ఈడిగ నర్సన్‌గౌడ్ ఉండవెల్లిలో వైన్‌షాపు దగ్గర 97 సీసాలు మద్యంను కొనుగోలు చేసి విక్రయించేందుకు స్వగ్రామానికి తీసుకెళ్తుండగా తనిఖీలలో మద్యం ఉన్నట్లు గుర్తించారన్నారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పెబ్బేరులో...

పెబ్బేరు, ఏప్రిల్ 19: పెబ్బేరు మండలంలో తాటిపాముల గ్రామంలో శుక్రవారం ఓ ఇంటిపై దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి పది లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్‌చేసి, ఈశ్వరయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

అర్ధరాత్రి పిడుగుపాటు : తప్పిన ప్రమాదం

అమరచింత, ఏప్రిల్ 19: మండలంలోని కొంకనోనిపల్లి గ్రామంలో శంకర్ అనే వ్యక్తి ఇంటి ఎదుట ఉన్న కొబ్బరిచెట్టుపై అర్ధరాత్రి పిడుపు పడింది. ఈ ప్రమాదంలో ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. గురువారం మధ్యాహ్నం నుంచే మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గాలి, మేఘాలు కమ్ముకున్నప్పటికీ ఎక్కడా వాన పడలేదు. కొంకనోనిపల్లిలో భారీగా వర్షంతోపాటు పిడుగు పడడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.

బైక్ పైనుంచి పడి వ్యక్తి మృతి

చిన్నంబావి, ఏప్రిల్ 19 : అదుపుతప్పి బైక్ పైనుంచి కింద పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని అమ్మాయిపల్లి శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై పబ్బతి రమేశ్ కథనం ప్రకారం మండలంలోని వెలగొండ గ్రామానికి చెందిన ఎరుకలి స్వాములు (48) వీపనగండ్ల నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తున్న సమయంలో వీపనగండ్ల, అమ్మాయిపల్లి గ్రామాల మధ్యలో బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడ్డాడు. ఈ ప్రమాదంలో బైక్ కింద పడడంతో ఎరుకలి స్వాములుకు తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. వాహనదారులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య సుజాత, ఇద్దరు కుమారులు, కూతులు ఉన్నట్లు చెప్పారు.

రూ.1.50లక్షలు సీజ్

గోపాల్‌పేట, ఏప్రిల్ 19 : మండలంలోని బుద్ధారం గండి చెక్‌పోస్టు వద్ద శుక్రవారం వాహన తనిఖీల్లో లభించిన డబ్బులను పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై హరి ప్రసాద్ కథనం ప్రకారం బిజినేపల్లి మండలం గుడ్ల నర్వ గ్రామానికి చెందిన శ్రీశైలం కారులో బుద్ధారం వస్తుండగా చెక్‌పోస్టు వద్ద వాహనాన్ని తనిఖీ చేయగా రూ. లక్షా50వేలు లభించగా డబ్బులను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రతికూలీకి పని కల్పించాలి

పాన్‌గల్, ఏప్రిల్ 19: గ్రామాల్లో ఉపాధి పనుల కు వచ్చే ప్రతి కూలీకి పని కల్పించాలని ఎంపీవో ర ఘురాములు అన్నారు. మండలకేంద్రంతోపాటు ఆయాగ్రామాల్లో ఉపాధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. కూలీలకు సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు.

కొలతల ప్రకారం పనులు

అయిజ రూరల్ ,ఏప్రిల్ 19 : ఉపాధి హామీ కూలీలు తమకు కేటాయించిన కొలతల ప్రకారం పనులు చేస్తే రూ. 300 కూలీ వస్తుందని డీఆర్‌డీవో నర్సింగరావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న తాండ్రపాడు, కేశవరం గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో వెంకటయ్య, ఏపీవో లాలునాయక్, అశోక్‌లు ఉన్నారు.

పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్నిప రిశీలిస్తున్నజి సీడీవో

● జీసీడీవో సుబ్బలక్ష్మి

చిన్నంబావి, ఏప్రిల్ 19 : పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో విద్యార్థినులకు రోగాలు దరిచేరవని తద్వారా విద్యార్థినులు ఆరోగ్యంగా ఉంటారని జీసీడీవో సుబ్బలక్ష్మి అన్నారు. మండలకేంద్రంలోని కస్తుర్బాగాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ముందుగా పాఠశాలలోని విద్యార్థుల హాజరు, రికార్డులు, తరగతి గదులు, పాఠశాల ఆవరణా న్ని పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినులకు నిత్యం ఉపాధ్యాయులు అందుబాటు లో ఉంటూ సిలబస్‌ను సకాలంలో పూర్తిచేయాలని, సబ్జెక్టుల వారీగా టెస్ట్‌లు పెడుతూ ఉండాలన్నారు. విద్యార్థినులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివినప్పుడే మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్‌వో రమాదేవి, ఉపాధ్యాయులు ఉమా వసీమ్, రాధా, ప్రశాంతి, అంజలి, మంజు, శైలజ తదితరులు ఉన్నారు.

ముందస్తు చర్యలు చేపట్టండి

● డీపీవో వెంకట్ రెడ్డి

తాగునీటిటా ్యంకునుప రిశీలిస్తున్న డీపీవో

అయిజ రూరల్ ,ఏప్రిల్ 19 : వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా చర్య లు తీసుకోవాలని డీపీవో వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని వేణిసోంపురం, కేశవరం గ్రా మాల్లో ఎంపీడీవో వెంకటయ్యతో కలిసి పర్యటించారు. ఇందులో భాగంగా గ్రామం లో మంచినీటి ట్యాంకులు, బోర్లు, బావులను పరిశీలించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి స మస్య రాకుండా ముందస్తుగా చర్యలు తీ సుకోవాలని సూచించారు. బోరుమోటర్లు, చేతి పంపులు పనిచేయకుంటే వెంటనే వా టిని మరమ్మతు చేయించాలన్నారు. అవసరమైన చోట కొత్త పరికరాలను అమర్చాల ని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీవో న ర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

WANTED
★హైదరాబాద్‌లో ఆర్థికంగా స్థిరపడడానికి అద్భుత అవకాశం కష్టపడి పనిచేసే వారికి మంచి సంపాదన, ఫ్రీ వసతి + భోజనం కలదు. ఫోన్: 8121748850
NT-340525

WANTED TEACHERS
★RBVRR Reddy Model High School (English Medium), NH-44, Williamkonda, Kothakota (Mdl), Wanaparthy Dist., requires Qualified and Experienced Teachers for all subjects for classes 5th to 10th. Boarding & Lodging provided. Mail your Resume to : rbvrrmhs1995@gmail.com contact No. 7032039346
NT-311989

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల